క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కె.కె.రాజు

సీతంపేట: జీవీఎంసీ 24వ వార్డులో బుల్లయ్య కళాశాల వద్ద జేసీఎస్ కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని సోమవారం ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రారంభించి, మాట్లాడారు. మండుతున్న ఎండల్లో పాదచారులు, వాహన చోదకులకు ఎండ తాపం నుంచి ఉపశమనం కలిగేలా చలివేంద్రాలు దోహదపడతాయన్నారు. కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, కాయల సూరారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సమ్మర్ క్యాంప్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గిదుతూరి నేహా

సీతంపేట: ఇండియా యూత్ ఫర్ సొసైటీ, ఇందిరా గాంధీ జూ పార్కు సంయుక్తంగా ఐదు రోజుల పాటు పర్యావరణ పరిరక్షణ యోధుల సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి గిదుతూరి నేహా తెలిపారు. రామా టాకీస్ సమీపంలోని సంస్థ కార్యాలయంలో సోమవారం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 నుంచి 18 ఏళ్ల వయస్సు గల వారు ఈ క్యాంప్‌లో పాల్గొనవచ్చని చెప్పారు. 3 రోజులు జూ పార్కులో, ఒక రోజు రీసైక్లింగ్ ప్లాంట్‌లో, మరో రోజు బయోడైవర్సిటీ పార్కులో ఈ శిబిరం ఉంటుందన్నారు. పిల్లలు, యువతకు పర్యావరణం, జంతువుల పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 89780 19596 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'నల్లటోపీ, నీలికళ్లు, తెల్లకళ్లు' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య మలయవాసిని తదితరులు

సీతంపేట: విశాఖ సాహితి, వింటేజ్ విశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రయాగ మురళీ మోహనకృష్ణ రచించిన నల్లటోపీ, నీలికళ్లు, తెల్లకళ్లు పుస్తకావిష్కరణ సభ సోమవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగింది. ఆచార్య కోలవెన్ను మలయవాసిని పుస్తకాన్ని ఆవిష్కరించి, సాహితీవేత్త డి.వి.సూర్యారావుకు సమర్పించారు. కథా రచయిత జె.పి. శర్మ పుస్తక సమీక్ష చేశారు. విదేశాల్లో వైద్య వృత్తి నిర్వహించి, అక్కడి అనుభవాలతో ఇంగ్లాండ్, డెన్మార్క్ వంటి పాశ్చాత్య దేశాల వారి జాతి అహంకారాన్ని , భారతీయులపై వాటి కుటిల వైఖరిని, ఆయా దేశాల ప్రజల భోగలాలసను రచయిత ప్రతిబింబిచారన్నారు. ధన సంపాదనకు మనం ఆయా దేశాలకు వెళ్లి ఆత్మాభిమానం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆచార్య వి.బాలమోహన్‌దాస్, డాక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా నూకాలమ్మ పండగ



అమ్మవారిని దర్శించుకుంటున్న కె.కె.రాజు

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు ఇందిరానగర్–3లో కొలువైన నూకాలమ్మ అమ్మవారి నెల పండగ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు చైతన్య, తేజ, షణ్ముఖ పాల్గొన్నారు.

డెవలప్‌మెంట్ వాచ్

రహదారులు తళుక్కు



49వ వార్డు మురళీనగర్‌లోని ఓ వీధిలో నిర్మించిన తారురోడ్డు



49వ వార్డు అయ్యప్పనగర్‌లో అభివృద్ధి చేసిన తారురోడ్డు



51వ వార్డులో అద్దంలా మెరుస్తున్న మాధవధార ప్రధాన రహదారి



50వ వార్డులో ఆధునికీకరించిన మురళీనగర్ మెయిన్ రోడ్డు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సువరి పాలనలో రహదారుల దశ తిరిగింది. కొన్ని దశాబ్దాల నుంచి అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గ రోడ్లు.. ఈ ఐదేళ్లలో ఎంతో బాగుపడ్డాయి. జీవీఎంసీ 49, 50, 51 వార్డుల్లో అద్దంలా మెరిసేలా అందమైన.. నాణ్యమైన రహదారులు నిర్మించారు. ప్రతి వార్డులో రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్ల జీవీఎంసీ నిధులతో బీటీ, సీసీ రోడ్లు, ప్రధాన రహదారుల ఆధునికీకరణ, విస్తరణ పనులు చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు చొరవతో కోట్ల రూపాయలు వెచ్చించి రహదారుల పనులు పూర్తి చేశారు.

– మర్రిపాలెం

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీ, కె.కె.రాజులను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

- ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు
- పాస్టర్లతో ఆత్మీయ సమావేశం

మర్రిపాలెం: అందరూ కలిసి సమైక్యంగా వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కృషి చేయాలని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పిలుపునిచ్చారు. పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతుగా 51వ వార్డు వుడా కాలనీలోని గ్రాండ్ మిలాన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉత్తర నియోజకవర్గంలోని పాస్టర్లు పాల్ సుధాకర్, కోడి బాబ్జి, శ్యామ్, ఆనంద్, పాల్ విక్టర్, క్రైస్తవ మతస్తుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వాటిని నేరుగా లబ్ధిదారు ఇంటి వద్దకే చేరవేసేలా చర్యలు చేపట్టారన్నారు. మహిళలకు ఆర్థిక చేయూత అందించడంతోపాటు చట్టసభల్లో అధిక ప్రాధాన్యం కల్పించి జగన్ చరిత్రలో నిలిచారని కొనియాడారు.

ప్రజలకు మంచి చేయాలన్నదే జగన్ తపన

కె.కె.రాజు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు మంచి చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తపన పడుతుంటారన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. దిగ్గజ సంస్థలైనా ఇనార్బిట్ మాల్, రహేజా వంటి కంపెనీలను తీసుకొచ్చామని, యువతకు మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అభివృద్ధి అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ గెలిచేలా సహకరించాలని కోరారు. అనంతరం నమూనా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని పాస్టర్లకు వారు వివరించారు. బొత్స ఝాన్సీ, కె.కె.రాజులకు పాస్టర్లు ఆశీర్వదించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, పెరికి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే 'విజన్ విశాఖ'





మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

శిష్టకరణ ఆత్మీయ సమ్మేళనంలో బొత్స ఝాన్సీ, కె.కె.రాజు

మర్రిపాలెం: విజన్ విశాఖ కావాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. మురళీనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాత్రి ఏపీ స్టేట్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కంతి మహంతి అనూషా పట్నాయక్ ఆధ్వర్యంలో శిష్టకరణ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ప్రజలందరూ మెచ్చేలా సీఎం జగన్ పరిపాలన సాగించారని బొత్స ఝాన్సీ అన్నారు. గతంలో ఎంపీగా ఉత్తరాంధ్ర సమస్యలను ఎన్నో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు.

టీడీపీ అధినేత చంద్రబాబు ఉత్తరాంధ్ర ద్రోహి అని కె.కె.రాజు మండిపడ్డారు. అప్పుడు హైదరాబాద్, ఇప్పుడు అమరావతి అని ప్రజలను మోసం చేసి నీచరాజకీయాలు చేస్తున్నారన్నారు. వైఎస్ కుటుంబంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందిందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నడిపిస్తుంటే ప్రతిపక్షాలు అక్కసుతో అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, కార్పొరేటర్లు వావిపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కార్పొరేషన్ డైరెక్టర్లు రాధ, చంద్రమౌళి, అఖిల భారత శిష్టకరణ అధ్యక్షుడు వెంకటేశ్వర బెనర్జీ, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు మహంతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, జనసేన శ్రేణులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కె.కె.రాజు తదితరులు

మర్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు జాకీర్‌హుస్సేన్ నగర్‌కు చెందిన టీడీపీ, జనసేన పార్టీల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. బిర్లా జంక్షన్ వద్ద ఓ ఫంక్షన్ హాల్‌లో కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో పార్టీలో చేరి మద్దతు తెలిపారు. వారికి కె.కె.రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేలా అందరికీ తెలియజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, పార్టీ ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, అమర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడండి

పీవోలు, ఏపీవోలతో కలెక్టర్ మల్లికార్జున



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున. చిత్రంలో జేసీ మయూర్ అశోక్, ఉత్తర ఆర్వో అఖిల

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు అప్రమత్తంగా ఉంటూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సమష్టి కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పిలుపునిచ్చారు. ఉత్తర, పెందుర్తి నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల్లో విధుల్లో భాగస్వామ్యమయ్యే పీవోలు, ఏపీవోలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం జరిగిన రెండో విడత శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు సంబంధించిన ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. అందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ఇంకా ఏమైనా సందేహాలుంటే రెండో విడత శిక్షణలో వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల అధికారులు సమయపాలన పాటించాలని, పోలింగ్ రోజున ఓపికతో ఓటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఎస్‌డీసీ డీఐవో చంద్రశేఖర్, అసిస్టెంట్ డీఐవో పాషా, ఉత్తర, పెందుర్తి నియోజకవర్గాల ఆర్వోలు అఖిల, శేషశైలజ, అధికారులు పాల్గొన్నారు.

శ్రీనివాస కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 22వ వార్షికోత్సవాల్లో భాగంగా శ్రీనివాసుడి కల్యాణోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న ఉత్సవాలు ప్రారంభమై 23తో ముగుస్తాయన్నారు. 19న ఉదయం 5 గంటలకు వైభవుడికి సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగం, మంగళాశాసనం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, ఋత్విక్‌వరణ, రక్షాసూత్రబంధన, మృత్సంగ్రహణం, అంకురార్పణ, పతాక ప్రతిష్ఠ, విశేష హోమాలు, మహానివేదన, మంగళాశాసనం, నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు ఎదురు సన్నాహ ఉత్సవం అనంతరం 6 గంటలకు శ్రీవారి కల్యాణం చేస్తామని చెప్పారు. 20వ తేదీన ఉదయాస్తమాన సేవలతో పాటు 9 గంటలకు లక్ష మల్లెలతో అర్చన, సాయంత్ర 5 గంటలకు సదస్యోత్సవం నిర్వహిస్తారు. 21న ఉదయం 9 గంటలకు శ్రీవారికి చక్రస్నానం, వసంతోత్సవం, సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ, 22న ఉదయం తిరువీధి మహోత్సవం, 23న ఉదయం 6 గంటలకు వైభవుడికి పౌర్ణమి పంచామృతాభిషేకం అనంతరం సర్వాంగ వజ్రకవచంతో శ్రీవారి దర్శనం, 25న మధ్యాహ్నం నారాయణ సేవ(అన్నదానం) కార్యక్రమం జరుగుతుంది.

ప్రచార హోరు.. 'ఫ్యాన్' జోరు

- సంక్షేమ పాలనకు పట్టం కట్టండి : ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ
- వైఎస్సార్‌సీపీని గెలిపించండి : ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



ప్రచార రథంపై ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు



పైనాపిల్ గజమాలతో కె.కె.రాజుకు ఘన స్వాగతం పలుకుతున్న బాణాల శ్రీనివాసరావు

సీతంపేట: సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరు పెంచింది. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. 80 ఫీట్ రోడ్ రైల్వే న్యూకాలనీ వద్ద ప్రారంభమైన ప్రచార ర్యాలీ గవర తాటిచెట్లపాలెం, అబిద్‌నగర్, రామచంద్రానగర్, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో సాగింది. 80 ఫీట్ రోడ్‌లో పైనాపిల్‌తో తయారు చేసిన భారీ గజమాలను క్రేన్‌తో కె.కె.రాజుకు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రచార రథాలు, తీన్‌మార్, గుర్రాలు, ఒంటెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వెంటరాగా ప్రచార రథంపై అభివాదం చేస్తూ ఝాన్సీ, కె.కె.రాజు ముందుకు సాగారు. వీరికి అడుగడుగునా మహిళలు హారతులు, పూల వర్షంతో బ్రహ్మరథం పట్టారు.

హామీలన్నీ నెరవేర్చాం

ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ఉత్తరాంధ్ర, విశాఖ అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని, సంక్షేమ పాలన కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. కె.కె.రాజు మాట్లాడుతూ ఐదేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి, మీ ఇంటికి మంచి జరిగితేనే ఓటెయ్యండని ధైర్యంగా అడిగినా ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనన్నారు. అటువంటి సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నను ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

రూ.17.83 కోట్లతో అభివృద్ధి

జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు సహకారంతో ఐదేళ్లలో 44వ వార్డులో రూ.17.83 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని కె.కె.రాజు తెలిపారు. వార్డులోని ప్రతి ప్రాంతంలో సీసీ, బీటీ రోడ్లు, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్ విస్తరణ, బ్యూటిఫికేషన్, స్మార్ట్ బస్‌షెల్టర్లు, ఫుట్‌పాత్‌లు, సీసీ డ్రెయిన్లు, శ్మశానవాటికల అభివృద్ధి, ఉర్దూ స్కూల్‌లో అదనపు భవన నిర్మాణం, మౌలిక వసతులు కల్పించామన్నారు. నగరంలో హైవేకు ల్యాండ్‌మార్క్‌గా నిలిచేలా గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేశామన్నారు. 24/7 తాగునీటి సరఫరా, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంపు, కంటైనర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, బాణాల తరుణ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, యువజన విభాగం నాయకులు, మహిళలు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఆకర్షణగా ప్రచార రథాలు



ప్రచారం రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న బొత్స ఝాన్సీ, కె.కె.రాజు

ప్రచార పర్వం



ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని డప్పు వాయిస్తూ సీతంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ – సీతంపేట



53వ వార్డు మర్రిపాలెం శ్రీనివాస స్ట్రీట్‌లో నమూనా ఈవీఎం ద్వారా ప్రచారం చేసి ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరుతున్న కార్పొరేటర్ బర్కత్ అలీ, పార్టీ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, నాయకులు – మర్రిపాలెం



బొత్స ఝాన్సీ, కె.కె.రాజులను గెలిపించాలని కోరుతూ 26వ వార్డు అక్కయ్యపాలెంలో కరపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీవాత్సవ, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, కాళ్ల సూర్యప్రకాష్, తోట దుర్గారావు, కోడూరి సుశీల, నక్కా శ్యామల, సీతారామరాజు, పీలా అనురాగ్ తదితర నాయకులు – సీతంపేట



48వ వార్డు బర్మాక్యాంప్ పరిధి ఏఎస్సార్ నగర్, శ్రీనివాస నగర్ కొండవాలు ప్రాంతాల్లో కె.కె.రాజుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి, 229 పోలింగ్ బూత్ కన్వీనర్ జి.కె.మహేష్, మహిళా అధ్యక్షురాలు పద్మా, గృహసారథులు ఐ.పవన్ కుమార్, మహేష్ తదితరులు – కంచరపాలెం



నందగిరినగర్‌లో నమూనా ఈవీఎంతో ఓటు వేసే విధానంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ – సీతంపేట



వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులను గెలిపించాలని కోరుతూ సోమవారం 53వ వార్డు మర్రిపాలెం జాకీర్‌హుస్సేన్ నగర్‌లో ప్రచారం చేసి, ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ విభాగం కమిటీ కార్యదర్శి షేక్ బాబ్జి – మర్రిపాలెం